తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం 10 మే 2025
పేజీలు : 08

### ఆన్‌లైన్‌లోనూ మోసాలు..

వాట్సప్ కాల్స్ ద్వారా తక్కువ ధరకు బంగారం విక్రయిస్తామంటూ మోసగాళ్లు వలవేస్తున్నారు. ఇటీవల సైబర్ క్రైమ్ పోలీసులు ఓ నేరగాణ్ణి అరెస్ట్ చేశారు. అతడు బంగారం వ్యాపారినని చెప్పుకుంటూ, ముంబైలో తక్కువ ధరకు బంగారం ఇస్తామని నమ్మించి, ఓ నగరవాసి నుంచి రూ.5 లక్షలు కొట్టేశాడు. మొదట్లో తక్కువ ధరకు కొంత బంగారం ఇచ్చి, ఆ తర్వాత పెద్ద మొత్తం వసూలు చేసి స్పందించని సంఘటనలూ బయటపడ్డాయి.



# పసిడి పేరుతో కొత్త మోసాలు!

## బంగారం ధరలు ఆకాశాన్నంటడంతో ముఠాలు రంగంలోకి..

- తక్కువ ధరకు బంగారమంటూ మోసాలు..
- దృష్టి మరల్చి చోరీలు, నకిలీలతో బురిడీలు..
- ఆన్‌లైన్‌లోనూ తక్కువ రేటంటూ దగా..
- అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక..

### పోలీసులు సూచనలు:

- తెలియని వ్యక్తుల నుంచి బంగారం కొనుగోలు చేయవద్దు.
- నాణ్యత పరీక్షించకుండా, రసీదు లేకుండా కొనుగోళ్లు చేయొద్దు.
- మోసపోయిన వెంటనే సైబర్ క్రైమ్ లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయండి.
- ప్రజలు అప్రమత్తంగా ఉంటే నేరాలను అరికట్టడంలో సహాయపడుతుందని పోలీసులు తెలిపారు

హైదరాబాద్, (జనంసాక్షి) : పుత్తడి ధర రికార్డు స్థాయికి చేరడంతో భవిష్యత్తులో ధరలు పెరుగుతాయా, తగ్గుతాయా అనే చర్చ సామాన్యుల నుంచి సంపన్నుల వరకు నడుస్తోంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు మోసగాళ్లు రంగంలోకి దిగారు. తక్కువ ధరకు బంగారమంటూ నమ్మించి, డబ్బులు కొట్టేసి పరారవుతున్నారు. నగరం లో అంతర్రాష్ట్ర ముఠాలు నకిలీ బంగారం అంటగట్టి మోసాలకు పాల్పడుతు న్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. తెలియని వ్యక్తులు, సంస్థల పేరిట వచ్చే ప్రకటనలను నమ్మవద్దని పోలీసులు సూచిస్తున్నారు. ఇటీవల ఓ మోసగాడు, దుబాయ్ నుంచి బంగారు బిస్కెట్లు తెస్తామంటూ ఆశచూపి, అడ్వాన్స్‌గా రూ.8.5 లక్షలు వసూలు చేసి పరారయ్యాడు. ఈ విషయం పంచాయతీ పెద్దల వద్దకు చేరడంతో, కొంత డబ్బు ఇచ్చి మోసగాడు తప్పించుకున్నాడు. పోలీస్ కమిషనరేట్ సమీపంలో జరిగిన ఈ మోసంలో బాధితులు సుమారు కోటి రూపాయలు కోల్పోయినట్లు తెలిసింది. ఫిర్యాదు రాకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేయలేదు.
కొన్ని నెలల క్రితం సీసీఎస్ పోలీసులకు వచ్చిన ఫిర్యాదు ప్రకారం, ఓ ముఠా రూ.50 వేలు కట్టిన వారికి 10 శాతం తక్కువ ధరకు బంగారం ఇస్తామని చెప్పి, సుమారు రూ.4 కోట్లు వసూలు చేసి పరారైంది. గొలుసు కట్టు పద్ధతిలో బంగారు నాణేల పేరుతో కూడా మోసాలు జరుగుతున్నాయి.

### బంగారం కొట్టేసే ముఠాలు..!

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మధ్యప్రదేశ్‌లకు చెందిన ముఠాలు నగరంలో వ్యాపారులు, గృహిణులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నాయి. పాత బంగారం దొరికిందంటూ బంగారు కడ్డీలు చూపిస్తూ, ఒకవైపు అసలు బంగారం ఉండేలా జాగ్రత్తపడుతున్నారు. నాణ్యత తనిఖీ సమయంలో బంగారం ఉన్నట్లు చూపించి, తక్కువ ధరకు ఇస్తున్నామంటూ నమ్మబలు కుతారు. దీంతో లక్ష రూపాయల విలువైన బంగారం రూ.80 వేలకే దొరుకుతుందని నమ్మి, జనం కొనుగోలు చేసి మోసపోతున్నారు. కొన్నిచోట్ల పురాతన నాణేల పేరుతోనూ మోసాలు చేస్తున్నారు. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, చిక్కడపల్లి, హిమాయత్‌నగర్‌లో ఈ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.



## ప్రతి ఒక్కరు భారత సైన్యానికి అండగా నిలవాలి

ఎన్డీఎఫ్‌కు ఆర్బీఓఎల్ నుంచి రూ. 2లక్షల విరాళం
ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగులు

➤ మెయిన్‌లో..



## జవహర్‌నగర్‌లో ముగ్గురు కార్మికుల దుర్ఘటన బాధకారం

- బాధిత కుటుంబాలకు పరిహారం
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

➤ మెయిన్‌లో..

➤ మెయిన్‌లో..

## సేంద్రియ పద్ధతుల ద్వారా అధిక దిగుబడి

- డీవో నరసింహారావు
- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు




➤ మెయిన్‌లో..

## నగర ప్రజల అవసరాలను తీర్చేందుకు మై జిహెచ్ఎంసి యాప్

# యథేచ్ఛగా ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు

**రాజేంద్రనగర్, మే 9 (జనంసాక్షి) :**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో యథేచ్ఛగా ప్రభుత్వ భూమి మొత్తం కబ్జాకు గురవుతుంది. వివరాల ప్రకారం మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడలో ని నెమలి నగర్ లోని ప్రభుత్వ పట్టా భూమిలో దొంగ పత్రాలు సృష్టించి అక్రమార్కులు యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నా రెవెన్యూ మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే స్థలంలో గత 8 నెలల క్రితం రెవెన్యూ అధికారులు నిర్మించిన షెడ్లను కూల్చివేసినా తిరిగి నిర్మాణాలు చేపట్టి, విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ మున్సిపాలిటీ, జలమండలి అధికారులు కాసుల వర్షం కు దాసోహం అవుతున్నారని మున్సిపాలిటీ ప్రజల నుంచి విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ భూముల నిర్మించిన అక్రమణలను కూల్చివేయాలని కోరుతున్నారు.

### ప్రభుత్వ భూమిలో వెలసిన నిర్మాణం కూల్చివేస్తాం

**గండిపేట మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి**

నెమలి నగర్ ప్రభుత్వ భూమిలో ఆక్రమణలపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఈ విషయంపై మా అధికారులు వివరాలు సేకరిస్తున్నారని, ఆక్రమణదారులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.



# సేంద్రియ పద్ధతుల ద్వారా అధిక దిగుబడి : డిఎవో నరసింహారావు



**శంషాబాద్, మే 9 (జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. రైతు ముంగిట్లో అన్నదాతల అవగాహనా కార్యక్రమం శంషాబాద్ మండలం జూకల్ గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డిఎఓ నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా రూపొందించిన రైతు ముంగిట్లో శాస్త్రవేతలు కార్యక్రమం అన్న దాతలకు ఎంతో మేలు కలిగించే కార్యక్రమం అన్నారు. రైతులు అధిక దిగుబడి సాధించే పంటలను ఎన్నుకోవాలి. సేంద్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయం లాభదాయకమన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరుగలం కష్టపడి పనిచేసే రైతన్నలు చేసే కష్టం అవగాహనతో కూడినది అయితే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. మన ముంగిటికే శాస్త్రవేత్తలు వచ్చి పంటలు ఎలా పండించాలి, అధిక దిగుబడి ఎలా తీసుకురావాలి అనే అవగాహన కల్పించడం ఎంతో సంతోషం అన్నారు. రైతులు నిరంతరం శాస్త్రవేత్తలు చెప్పిన సూచనలు పాటిస్తూ మేలు రకమైన పంటలు పండిస్తూ అధిక దిగుబడికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధ నేపథ్యంలో పాకిస్తాన్ ప్రాంతంలో ఉగ్రదాడుల క్యాంపులను నామరూపాలు లేకుండా చేయాలన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు పూర్తి మద్దతు



తెలిపారు. భారత దేశ ఆర్మీ అధికారులు సరైన రీతిలో పాకిస్తానుకు జవాబిస్తున్నారు. అమాయకులైన బెల్గాం యాత్రికులను పొట్టన పెట్టుకున్న తీవ్రవాదులను అంతమొందించాలన్నారు. మువ్వన్నెల జెండాకు సెల్యూట్ చేశారు. కార్యక్రమం ప్రోగ్రాం ఇంచార్జి వాణి, ఏడిఏ కవిత, మాజీ సర్పంచ్ నరసమ్మ, మాజీ జడ్పీటీసీ తన్వి రాజ్, సొసైటీ చైర్మన్ శ్రవణ్ గౌడ్, వైస్ చైర్మన్, శేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ల,నిరటిరాజు ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగొని శ్రీకాంత్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె - వాల్ పోస్టర్ విడుదల

**శంషాబాద్, మే 9 (జనంసాక్షి):** కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు శుక్రవారం పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలుతో కలిసి పాలమాకుల జంగయ్య శంషాబాద్‌లో సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 44 పాత కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చిన నాలుగు కొత్త కోడ్లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై జరుగుతున్న ఈ పోరాటంలో భాగంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని అయిన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి



చందు యాదవ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే నర్సింహారెడ్డి, వడ్ల సత్యనారాయణ, ఎస్ మల్లేష్, రమావత్, సక్రూ నాయక్, నర్రగిరి, బాబురావు, రాజు, నారాయణ, మహదేవ్ శివ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరలను ఆశీర్వదించిన సీఈఓ శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు మే 9(జనంసాక్షి):** పట్టణంలోని పలు వివాహ వేడుకలలో ఆర్బిఎల్ సీఈవో బియ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా పట్టణ సమీపంలోని జి.పి.ఆర్ గార్డెన్స్‌లో (సుష్మ-అఖిలేష్) వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం ఏర్పాటుచేసిన విందులో పాల్గొని ఆరగించారు.ఈ వివాహవేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



**అల్వాల్, మే 9 (జనంసాక్షి):** భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ పూజలు చేపట్టినట్టు దేవాలయ అధికారులు తెలిపారు. దేశ రక్షణ కోసం పరితపించే సైనికులకు మద్దతుగా స్వామివారికి అభిషేకం, అర్చనలు, ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.

## ప్రజలకు సేవా చేసేందుకు వ్యాపారం ప్రారంభించడం అభినందనీయం




**మొయినాబాద్ మే 9(జనంసాక్షి):** ప్రజలకు సేవా చేయాలనే మంచి ఆలోచనతో యువత వ్యాపారం ప్రారంభించడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో అదే గ్రామానికి చెందిన వడ్ల హరిశంకరాచారి శ్రీ వెంకటేశ్వర పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మసీ కేంద్రం, మెడికల్ షాపును శుక్రవారం కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించాడు. అనంతరం మాట్లాడుతూ చిన్న వయసులోనే వ్యాపారం ప్రారంభించడంతో వారిని అభినందించారు. వ్యాపారంలో లాభార్జనే ధ్యేయంగా కాకుండా నాణ్యమైన ఔషదాలను విక్రయించాలని సూచించారు. స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త నర్సింహ్మారెడ్డి, ముదిగొండ రవియాదవ్, నరోత్తంరెడ్డి, కొత్త మాణిక్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు అరవింద్ రజక, దారెడ్డి కృష్ణారెడ్డి, అంజయ్య గౌడ్, అతిక్, తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అల్వాల్, మే 9 (జనంసాక్షి):** జగద్గురు శ్రీరామానుజాచార్యుల 1008వ జయంతిని పురస్కరించుకొని మే 10న శనివారం ఉదయం స్వామి దేశికన్ సోత్ర పాఠ గోష్టి ఆధ్వర్యంలో అల్వాల్ లో శ్రీ బాలాజీ దేవాలయం ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం కిమ్స్ ఫౌండేషన్ మరియు డాక్టర్ టీం విమలాకర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు గోష్టి సభ్యులు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే టోకెన్ తీసుకున్న వారికి వైద్య పరీక్షల కోసం అవకాశం కల్పించనున్నారని తెలిపారు. అనంతరం టెస్ట్‌లు, తనిఖీలు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో అల్ట్రాసౌండ్ అబ్డామిన్, ఫైబ్రోస్కాన్, ఈసీజీ, హెచ్‌బీఎస్ఎజీ, యూజీఐ ఎండోస్కోపీ, టుడి ఎకో, ఆర్‌బీఎస్, హెచ్‌సీవీ, ప్రోక్టోస్కోపీ, సీబీపీ, లిపిడ్ ప్రొఫైల్, లివర్ ఫంక్షన్ టెస్టులు నిర్వహించనున్నారు. అలాగే గ్యాస్ట్రోఇంటెస్టినల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కూడా ఉంటాయని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్వామి దేశికన్ సోత్ర పాఠ గోష్టి పిలుపునిచ్చారు.

## రైతు కూలీ బిడ్డకు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్



**ఓయూ మే 9 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం గూడూరు గ్రామంలో రైతు కుటుంబానికి చెందిన స్వరూప -నరసింహ దంపతుల కుమారుడు కొర్వి బాలకృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డు పొందారు. ఉస్మానియా యూనవర్సిటీ ఇంగ్లీష్ విభాగంలో "ఎన్హెన్సింగ్ సాఫ్ట్ స్కిల్స్ త్రూ లిటరేచర్ అమాంగ్ స్టూడెంట్స్ ఆఫ్ ప్రొఫెషనల్ కోర్సెస్ ఇన్ తెలంగాణ" అనే అంశంపై ప్రో. కొండా నాగేశ్వర్ రావు పర్యవేక్షణలో డాక్టరేట్ లభించింది.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా క్యామ రాజేష్




**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్‌గా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ పట్టణానికి చెందిన క్యామ రాజేష్ నియామకం అయ్యారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, జిల్లా ఇంచార్జులు రామ్ రెడ్డి, అరవింద్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్‌గా నియమితులైన క్యామ రాజేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్‌గా నియామకానికి ప్రోత్సహించి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు యూత్ కాంగ్రెస్ పార్టీ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకుల సహకారంతో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళి అర్హులైన లబ్ధిదారులందరికీ ఆరు గ్యారంటీల పథకాలు అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.

## ప్రతి ఒక్కరు భారత సైన్యానికి అండగా నిలవాలి

- ఎన్డీఎఫ్‌కు ఆర్బీఓఎల్ నుంచి రూ. 2లక్షల విరాళం
- ఆర్బీఓఎల్ సీఈఓ బియ్యని శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగులు

**తాండూరు మే 9(జనంసాక్షి):** ప్రతిఒక్కరు భారత సైన్యానికి అండగా నిలవాలని ఆర్బీఓఎల్ సీఈఓ బియ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సైనిక కుటుంబాల సంక్షేమం కోసం భారత సైన్యం ఏర్పాటు చేసిన జాతీయ రక్షణ నిధి(ఎన్డీఎఫ్)కు శుక్రవారం ఆర్బీఓఎల్ తరుపున సీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎండీ సరళా రెడ్డి, సీఎఫ్ఎ అరవపాలి వేణు, ఉద్యోగులు రూ.2లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్ పహెల్గాంలో ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం, సైన్యం విరోచితంగా చేసిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారత సైనిక కుటుంబాల సంక్షేమం కోసం భారత సైన్యం ఏర్పాటు చేసిన ఎన్డీఎఫ్ కు తమ వంతు బాధ్యతగా విరాళం అందజేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు భారత సైన్యానికి అండగా నిలిచి కర్తవ్యాన్ని చాటుకోవాలన్నారు.






## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
# రామాలయంలో ప్రత్యేక పూజలు



**కూకట్ పల్లి, మే 09(జనంసాక్షి):** ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరం ఇప్పుడు ఒక సైనికుల్లా పని చేయాలని ఏకతాటిపై నిలుచుని దేశానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు తూము శ్రావణ్ కుమార్ పగడాల బాబురావు ఆలయ చైర్మన్ తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

# నంది వనపర్తిలో ఆయుష్ వైద్య శిబిరం



**యాచారం, (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఆయుర్వేద ఉచిత వైద్యశిబిరాన్ని డాక్టర్ ఇందిరా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇందిరా మాట్లాడుతూ.. నంది వనపర్తి గ్రామంలో ప్రతినెల రెండో గురువారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ప్రాచీన కాలం నుండి వస్తున్న ఆయుర్వేద ఔషధాలు ఎంతగానో పనిచేస్తాయని తెలిపారు. ప్రజలు ఈ ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 117 మంది రోగులకు ఉచితంగా షుగర్ పరీక్షలు వారికి మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వాతంకు సంబంధించిన, జీర్ణకోశ వ్యాధులకు, చర్మం వ్యాధులకు బలహీనత సంబంధించిన వ్యాధులకు సాంప్రదాయమైన వైద్యం ఆయుర్వేదంలో ప్రత్యేకంగా ఉన్నాయని వాటి వివరాలు రోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అటెండర్ దార రాములు, ఆశ వర్కర్లు సైదమ్మ, సువర్ణ, సావిత్రి ,గ్రామ ప్రజలు రాంరెడ్డి ,సుజాత, కాలె యాదయ్య, కొండూరు శేఖర్ ,బేగరి పాపయ్య, కొంగరి మల్లయ్య, బుగ్గ రాములు ,సావిత్రమ్మ ,ఎన్ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# 12న ఇంటర్నేషన్ నర్సస్ డే వేడుకలు



**హైదరాబాద్ (జనంసాక్షి):** తెలంగాణ నర్సస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగే ఇంటర్నేషన్ నర్సస్ డే వేడుకల పోస్టర్‌ను ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ సెక్రటేరియట్లో ఆయన ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, జాయింట్ సెక్రటరీ లక్ష్మణ్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ వీరమ్మ, నర్సింగ్ ఆఫీసర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ పెద్దసంఖ్యలో రాష్ట్రంలోని మన నర్సింగ్ ఆఫీసర్స్ అందరూ పాల్గొన్నాలని ఆమె పిలుపు ఇచ్చారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే నర్సింగ్ ఆఫీసర్స్‌కి 6,956 ఎల్బీనగర్ అపాయింట్మెంట్ పత్రాలు ఇచ్చారు. జిల్లాలో నూతన నర్సింగ్ కాలేజీలు రాష్ట్రంలో మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు, మరో 2,300 నర్సింగ్ ఆఫీసర్స్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ జరుగుతుంది. నిమ్స్ వైద్యశాలలో నర్సింగ్ ఆఫీసర్స్ యూనిఫాం డ్రెస్‌కోడ్ మార్పు, నర్సింగ్ క్యాడర్‌లో ప్రమోషన్, సాధారణ బదిలీలు చేశారు. పెద్దఎత్తున మన నర్సింగ్ ఆఫీసర్స్ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు.

# జెపి నారాయణ నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా : రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి



**శేరిలింగంపల్లి, మే 09 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధి జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి తాను చిత్తశుద్ధితో ముందుకు సాగుతానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీపేర్కొన్నారు. ఈ మేరకు జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ శుక్రవారం రాష్ట్ర ప్రజాపద్దల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ క్రమంలో నూతన కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కమిటీకి అరికపూడి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీకి తాను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నూతన అసోసియేషన్ చైర్మన్ అరికెపూడికి వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అరికపూడి అనంతరం సమావేశంలో మాట్లాడుతూ జేపీ నారాయణ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తిమేరకు ఆ కాలనీ పరిధిలో నెలకొన్న సమస్యలను గూర్చి జేపీ నారాయణ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు తనను సంప్రదించడం జరిగిందని, పలు సమస్యలు మరియు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వీలైనంత త్వరలో జేపీ నారాయణ నగర్ కాలనీలో పాదయాత్రను నిర్వహించి స్థానిక సమస్యలను తెలుసుకోవడం ద్వారా వాటి పరిష్కారానికి నిజాయితీగా ముందుకు సాగుతానన్నారు. జేపీ నారాయణ నగర్ కాలనీ పరిధిలో మంచినీటి సౌకర్యాన్ని మెరుగుపరచడానికి జలమండలి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్థానికంగా నెలకొన్న ఇబ్బందులు, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని భరోసాని వ్యక్తం చేశారు. త్వరలోనే తాగునీటి సమస్యకు అనువైన పరిష్కారం చూపిస్తానని, తక్కువ ప్రెజర్ వచ్చే చోట పైప్లైన్ మెరుగుపరిచి అవసరమైన ప్రెజర్ తో మంచినీటి సరఫరా జరిగేలా జలమండలి అధికారులతో చర్చించి పరిస్థితిని సరిదిద్దుతానని భరోసాని వ్యక్తం చేశారు. ఎండాకాలంను దృష్టిలో ఉంచుకొని సమస్య తీవ్రంగా ఉన్నందున ముందుగా దానిపై ప్రత్యేక దృష్టిని కేటాయించి అధిక నిధులను మంజూరు చేయడం ద్వారా పటిష్టమైన పైప్ లైన్ వ్యవస్థ ఏర్పాటుకు అధికారులతో కలిసి ముందుకు సాగుతామన్నారు. వీలైనంత త్వరగా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన మౌలిక సదుపాయాలను అతిత్వరలోనే పునరుద్ధరింప చేస్తామని కాలనీవాసులకు హామీని ఇచ్చారు. అదేవిధంగా ఏచిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా జేపీ నారాయణ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీవాసులకు అందుబాటులో ఉంటానని, అన్నివిధాల అండదండలు అందిస్తానని అరికెపూడి ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, కోటిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అంజయ్య, సూర్యనారాయణ, బసవేశ్వర్ రావు, జీవన్, సీతాకుమారి, మంజుల, జగదీశ్వర్ రావు, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, శైలేష్ రెడ్డి, శ్రీధరాచారి, వెంకట్రావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# యూకో బ్యాంక్ మేనేజర్ ఉదయ బాబు కుమార్ బదిలీకు ఘనంగా వీడ్కోలు

**మొయినాబాద్ మున్సిపాలిటీ ,మే 09(జనంసాక్షి):** గత మూడు సంవత్సరాలుగా మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు యూకో బ్యాంక్ మేనేజర్ గా తనవంతు విశేష సేవలు అందించి తోటి సిబ్బందితో పాటు, స్థానికంగా ప్రజాధరణ పొందిన ఉదయ బాబు కుమార్ బదిలీపై బెంగళూరుకు ట్రాన్స్ఫర్ కావడం జరిగింది. కాగా స్థానిక నేతలు,సిబ్బంది, గ్రామస్తులు వారి సేవలను గుర్తు చేసుకుంటూ ఉదయ్ కుమార్ ను శాలువాలతో బొకేతో సన్మానించి స్వీట్లు ఒకరికొకరు తినిపించుకున్నారు అనంతరం ఘనంగా సన్మానించడం జరిగింది. మాజీ సర్పంచ్ సంగేరి మల్లేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఇంతటి విశేష సేవలు అందించి ప్రజాదరణ పొందిన యూకో బ్యాంక్ మేనేజర్ బదిలీపై వెళ్లడం సర్వసాధారణం అయినప్పటికీ మాకు గ్రామస్తులకు రైతులకు ఒకంత బాధగా ఉందని తెలియజేశారు. ఎంతటి బాధ్యతాయుతంగా పనిచేసినప్పటికీ ఉద్యోగ బదిలీ విరమణ సర్వ సాధారణమని, రైతులకు ప్రజలకు, అందరికీ అందుబాటులో ఉంటూ బ్యాంకు సేవలను ప్రజల చేరువకు అందిస్తూ మండల స్థాయిలో తలలో నాలుకగా మెలిగిన ఉదయ్ బాబు కుమార్ బదిలీపై వెళ్లడం బాధాకరం అయినప్పటికీ ఆయన సేవలు ఆదర్శప్రాయంగా ఉంటాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో.. చిలుకూరు మాజీ సర్పంచ్ సంగేరి మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ ఆంద్రు, మాజీ ఎంపీటీసీ సహదేవ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు, సుభాష్ గౌడ్, గోల్డ్ అప్రైజర్ జ్ఞానేశ్వర్ చారి, క్యాషియర్ స్వప్న, అసిస్టెంట్ మేనేజర్ కావ్య, భావన, యాదయ్య గౌడ్ దర్శన్, దర్గా ప్రభు, ఆంజనేయులు గౌడ్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా శ్రవణ్ పుట్టినరోజు



**రాజేంద్రనగర్,మే9(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ కుమార్ పుట్టినరోజును రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో జరుపుకొని ఆశీర్వచనం తీసుకున్నారు. శుక్రవారం గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి శ్రవణ్ పుట్టినరోజు వేడుక జరగాక ఎమ్మెల్యే శ్రవణ్‌కు కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధోలు శ్రీరాములు పాల్గొన్నారు.

# హై అలర్ట్.. నగరంలో భద్రత కట్టుదిట్టం



**హైదరాబాద్ మే 09(జనంసాక్షి):** హైదరాబాద్‌లో హై అలర్ట్ కొనసాగుతోంది. భారత్ పాక్ మధ్య పరిణామాల నేపథ్యంలో నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. కీలక స్థావరాలు, సైనిక కంటోన్మెంట్లు, ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిఘా పెంచారు. సిటీలో మతపరమైన అల్లర్లు తలెత్తకుండా ముందస్తుగా గతంలో ఇటువంటి అల్లర్లను ప్రోత్సహించిన వారిని గుర్తించి వారిపై కన్నేశారు. పాతబస్తీ, కంటోన్మెంట్, సైదాబాద్, మలక్‌పేట వంటి ప్రాంతాల్లో పోలీసు భద్రత కొనసాగుతోంది. సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వస్తున్నారు. నగరంలో సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని, కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో అనుకూలతను బట్టి ఆయాప్రాంతాల్లో స్థానికుల సహకారం తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. ఇప్పటివరకు పాకిస్థాన్ విషయంలో కొంత సానుకూలంగా స్పందించిన వారిని కూడా గుర్తించి వారిపై కూడా దృష్టిపెట్టినట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో నగరంలో శాంతిభద్రతలు కాపాడడంతో పాటు యుద్ధవాతావరణం తలెత్తితే ప్రజలు తమను తాము రక్షించుకోవడం, పోలీసుల చర్యలపై ఎప్పటికప్పుడు ఆఫీసర్లతో సీపీ సమీక్ష నిర్వహిస్తున్నారు.